యువత భవితకు బంగారు బాటలు వేస్తా

- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లతో ఉపాధి కల్పనకు కృషి
- సకల జనుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట
- పొలిటికల్ టూరిస్టుల మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- చివరి రోజు గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో విస్తృత ప్రచారం

గరిడేపల్లి, నవంబర్ 28 : యువత భవితకు బంగారు బాటలు వేయడమే తన లక్ష్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ప్రచారానికి చివరి రోజైన మంగళవారం మండలంలోని గడ్డిపల్లి, కుతుబ్‌షాపురం గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ అంతా యువత చేతుల్లోనే ఉందని, దానిని గుర్తించే సీఎం కేసీఆర్ వారికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. దానిలో భాగంగానే నియోజకవర్గంలో ఐటీఐ కళాశాల, స్కిల్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేస్తానన్నారు. అదేవిధంగా వారికి మంచి ఉపాధి కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సకల జనుల సంతోషమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుల కోసం రైతుబంధు, బీమా, 24 గంటల కరెంట్ ఇవ్వడంతో పాటు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారన్నారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులకు అందేలా చూస్తానన్నారు. తాను స్థానికుడైనందున ఇక్కడి ప్రజల అవసరాలు తెలుసునని, వాటి కల్పనకు తగిన కృషి చేస్తున్నానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో నూతనంగా ఆర్డీఓ కార్యాలయం, ఈఎస్ఐ ఆస్పత్రి, ట్రైబల్ పాఠశాలలు, బంజారా భవన్, 12 జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశానన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని చెరువులకు ఫీడర్ ఛానళ్లు లేక నిండడం కొంత ఇబ్బంది అవుతుందని రైతుల కోసం వాటిని ఏర్పాటు చేస్తానన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే పొలిటికల్ టూరిస్టుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే ప్రతిఒక్కరూ కారు గుర్తుకే ఓటేసి గెలిపించి మరో ఐదేళ్లు సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. ప్రచారం సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు శానంపూడి సైదిరెడ్డికి మంగళ హారతులతో నీరాజనాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, నాయకులు మాశెట్టి శ్రీహరి, కుతుబ్‌శాపురం సర్పంచ్ నల్లపాటి వీరమ్మాభాస్కర్, గడ్డిపల్లి ఎంపీటీసీ మేకల స్రవంతీశోభన్‌బాబు, కీత అరవింద్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేశ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : గడ్డిపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, పక్కన బీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ

నేరేడుచర్ల రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

అభివృద్ధిని చూసి ఆదరించాలి

నేరేడుచర్ల : నియోజకవర్గంలో రూ.4వేల కోట్లతో చేసిన అభివృద్ధి ప్రతి ఒక్కరి కళ్లెదుటే ఉందని, దాన్ని చూసి మరోసారి మీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. మండలంలోని దిర్శించర్ల, కందులవారిగూడెం, రోళ్లవారిగూడెం, పులగంబండ తండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నేరేడుచర్ల పట్టణంలో భారీగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు సార్లు గెలిచిన ఉత్తమ్ కేవలం పదవుల కోసం ఆరాటపడడం తప్ప గ్రామాల్లో సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఉప ఎన్నికలో తనను గెలిపించడంతో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, హరీశ్‌రావు సహకారంతో అత్యధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. గల్లీలో ఉండే లీడర్ కావాలా.. ఢిల్లీలో కూర్చోని బ్రోకర్లను పెట్టుకొని నడిపించే నాయకుడు కావాలా తేల్చుకోవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రచారానికి గ్రామగ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్

– బీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ

రాష్ట్ర ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ మనకు అండగా ఉన్నంత కాలం ప్రజలకేం కాదని బీఆర్ఎస్ నాయకురాలు కాసోజు శంకరమ్మ అన్నారు. ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిచడంతో పాటు కుల, మతాలకు అతీతంగా వారి పండుగలకు ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. పల్లె నుంచి పట్టణం వరకు అన్నింటిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కొంత మంది పూటకో పార్టీ... గంటకో మాట మాట్లాడేవారు ఉన్నారని, వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సైదిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాణోతు రమణానాయక్, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్లు అలక సరిత, తాళ్లూరి సాయి, భాష, లలితాభరత్, షహనాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రామనర్సింహారెడ్డి మృతి

రామనర్సింహారెడ్డి(ఫైల్)

నేరేడుచర్ల, నవంబర్ 28 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తాటికొండ రామనర్సింహారెడ్డి(99) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతిచెందారు. గతంలో ఆయన నేరేడుచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సైతం పనిచేశారు. మండలాలు ఏర్పడ్డాక తొలి సారి మండల పరిషత్ ఎన్నికల్లో ఎంపీపీగా విజయం సాధించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఉప్పునూతల పురుషోత్తంరెడ్డికి శిష్యుడిగా పనిచేశారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి విధేయుడిగా ఉంటూ బీఆర్ఎస్‌లో పనిచేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందారు. రామనర్సింహారెడ్డికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

హుజూర్‌నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి : యాతవాకిళ్లలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మేళ్లచెర్వు, నవంబర్ 28 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ ఆ పార్టీ నాయకులు ప్రచారం చివరి రోజైన మంగళవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. మండల కేంద్రంతో పాటు కందిబండ, హేమ్లా తండా, రామాపురం, రేవూరు గ్రామాల్లో బూత్‌ల వారీగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మద్దతు కోరారు. ఎమ్మెల్యే సైదిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని నమూనా బ్యాలెట్‌ను చూపుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి బసవయ్య, బోగాల బాలవెంకట్‌రెడ్డి, సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు చివరిరోజు మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికెళ్లి ఓటర్లకు వివరించారు. యాతవాకిళ్లలో బీఆర్ఎస్ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహరాజు, నాయకులు కోలాహలం కృష్ణంరాజు, బైరి నరేశ్, కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, దొడ్డ నర్సింహారావు, నగేశ్ రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చయ్య, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మా నసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.

గరిడేపల్లి : కీతవారిగూడెంలో ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : రాష్ట్రంలో పేదల జీవితాలు బాగు పడాలంటే బీఆర్ఎస్‌కే ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. ప్రచారానికి చివరి రోజైన మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు తీసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టారని, దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాల్లో ఏదో ఒకటి తప్పక ప్రతి ఇంటిని చేరిందని, అటువంటి సంతోషమే మళ్లీ కలగాలంటే మరోసారి ఎమ్మెల్యే సైదిరెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకట్‌రెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు జోగు అరవిందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, నాయకులు కీత రామారావు, ముచ్చపోతుల కృష్ణ, బెక్కం విజయ్, యూత్ మండలాధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం సైదిరెడ్డితోనే సాధ్యం

– బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడె మన్సూర్ అలీ

గరిడేపల్లి : ముస్లిం మైనార్టీల సంక్షేమం ఎమ్మెల్యే సైదిరెడ్డితోనే సాధ్యమని బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకుడు మన్సూర్ అలీ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముస్లింలందరి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ఉండగా నివాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: సల్లగొండ.
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజుర్నగర్ : 9182777636